




RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

డిసెంబర్ : 16 శనివారం సంపుటి : 27 సంచిక : 276


# తాము తీసుకున్న గోతిలో...

## - ఎర్రగొండపాలెం వైకాపా పరిస్థితి అలాగే ఉంది



(అగ్ని న్యూస్ ప్రతినిధి, మార్కాపురం) నియోజకవర్గం లోని వైసీపీ లీడర్ల నడుమ వర్గ విభేదాలు తారాస్థాయి కి చేరుకున్నాయి.అసలు ఈ విభేదాలు సృష్టించింది మంత్రి సురేష్ అంటూ పార్టీ నాయకులు కొందరు ఆరోపిస్తున్నారు. ఆయన సృష్టించిన వర్గ విభేదాలే ప్రస్తుతం ఆయనకు తలనొప్పిగా మారాయి.ఆయన అనుకూల వర్గంవారు మంత్రి సురేష్ కు మద్దతు ఇస్తున్నారు. వ్యతిరేక వర్గం బహిరంగ సమావేశాలు ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. పుల్లలచెరువు మండలంలో రెంటపల్లి సుబ్బారెడ్డి అధ్వర్యంలో ఇటువంటి సమావేశాలు జరిగాయి. వైయస్ జయంతి, వర్ధంతి, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ సమయంలో సైతం గ్రామస్థాయి 2లో

# వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ జాయింట్ సెక్రెటరీగా షేక్షావలి



అగ్ని న్యూస్,మార్కాపురం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా షేక్ షెక్షా వలి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం సాయంత్రం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి అధికారి కంగా ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈయన గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో 2001- 2005 మధ్యకాలంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేశారు. అలాగే పట్టణం లోని ప్రజలకు బాగా సుపరిచితులు. ఈయన 2019 శాసన సభ ఎన్నికల అనంతరం టిడిపిని వీడి వైసిపి పార్టీలో చేరారు. అప్పటి నుండి వైసిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా షెక్షావలి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా తనను ఎంపిక చేసిన ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి,నియోజక వర్గ వైసిపి యువ నేత కుందూరు కృష్ణ మోహన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైసిపి ప్రభుత్వం నేడు మైనారిటీల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, జగన్ పాలనను అయన కొనియాడారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# బెదిరిస్తే భయపడం

## - తాళాలు పగులగొట్టి స్వాధీనం చేసుకుంటే సరిపోతుందా ?



అగ్ని న్యూస్, పొదిలి: బెదిరిస్తే భయపడేది లేదు..జీతాలు రాకపోయినా లెక్కచేయం.., అంగన్వాడీ నిర్వహణ ఆషామాషికాదని జిల్లా అంగన్వాడీ కార్యకర్తల నాయకురాలు శోభా రాణి స్పష్టం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని కోరుతూ చేపట్టిన నిరసన ను 4 వ రోజు సైతం అంగన్వాడీలు కొనసాగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. 2లో

## అంగన్వాడి కేంద్ర తాళాలు పగులగొట్టిన

# సచివాలయ సిబ్బంది

## - అడ్డుకున్న టిడిపి మాజీ కౌన్సిలర్ బషిరున్నిసా బేగం



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి సిబ్బంది ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే. అంగన్వాడీ కేంద్రాలను మూసివేస్తే చిన్నారులకు ఇబ్బంది అనిభావించిన ప్రభుత్వం, పోలీసుల సహకారంతో అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి,కేంద్రాల నిర్వహణ చేప ట్టారు. కాగా శుక్రవారం స్థానిక పీర్ల చావిడి సమీపంలోని గొర్లగడ్డలో ఉన్న అంగన్వాడి స్కూల్ తలుపులు వేసిన తాళాలను పగలగొట్టే ప్రయత్నం ఐదవ సచివాలయ సిబ్బంది చేశారు. దీనికి వ్యతిరేకంగా ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ బషీరున్నిసా బేగం, అంగన్వాడి స్కూల్ తాళాలు పగలకొట్టడం 2లో

RK అగ్నిన్యూస్ The Power Of Truth
16 శనివారం,డిసెంబర్ 2023

## ఎన్ స్క్వేర్ ప్రారంభించిన

### ఎమ్మెల్యే కేపీ

**- పాల్గొన్న జంకె, కందుల, వక్కలగడ్డ,అంది**









అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణం లోని ఎస్వీకేపీ కాలేజీ దగ్గర నూతనంగా ఎన్ స్క్వేర్ ఫుడ్,క్రికెట్ కోర్టు ను మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ఆలోచనలతో సృజనాత్మకంగా కోర్టు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ,టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున,శాసనాల వీరబ్రహ్మం,సిపిఐ నాయకులు అందె నాసరయ్యతదితరులు పాల్గొన్నారు.కోర్టు నిర్వాహకులు కిరణ్, సతీష్, నరసింహారెడ్డి తదితరులు అతిథులను స్వాగతించారు.

**అగ్ని ఇప్పుడు మీ చేతిలో :**

## తాము తీసుకున్న గోతిలో...

నుంచి నియోజకవర్గ స్థాయి వరకు వర్గ విభేదాలు బహిర్గతం అయ్యాయి. అంతే కాదు నియోజకవర్గం లోని అన్ని మండలాల పరిస్థితి దాదాపుగా అలానే ఉంది. వ్యతిరేక వర్గాన్ని ఏ మాత్రం కట్టడి చేయకపోగా,వారిని వెనుకుండి ప్రోత్సహించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో సర్వేలు నిర్వహించిన పార్టీ అధిష్టానం ఎర్రగొండపాలెం లో మంత్రి సురేష్ గెలుపు కష్టమని నిర్ధారణకు వచ్చాయి. దీంతో కొన్ని నెలలక్రితమే ఎర్రగొండపాలెం లో కొత్త అభ్యర్థిని పోటీలో దించాలని పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్ణయించుకున్నారు. వైసిపి ఎర్రగొండపాలెంనియోజకవర్గం లో నష్ట నివారణ చర్యలలో భాగంగా అభ్యర్థుల మార్పిడికి సంబంధించి తొలిజాబితా లోనే మంత్రిసురేష్ పేరు చేర్చినట్లు తెలుస్తోంది.

## బెదిరిస్తే భయపడం

అధికారులు అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి స్వాధిన పరుచుకున్నంత మాత్రాన సరిపోదని అంగన్వాడీ కేంద్రాలు నడపడం ఆషామాషీ కాదనీ, పిల్లలకు రకరకాల సేవలు చేయవలసి ఉంటుందన్నారు.అధికారులు ఈ సేవలన్ని చేస్తారా అని ప్రశ్నించారు. జీతాలు పోయినా తగ్గేది లేదని చెప్పారు. బెదిరిస్తే ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.

## అంగన్వాడి కేంద్ర తాళాలు పగులగొట్టిన సచివాలయ సిబ్బంది

ఏమిటి అని సచివాలయ సిబ్బందిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార వైసీపీ ప్రభుత్వం అంగన్వాడి సిబ్బంది యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా వారు రోడ్లపైకి వచ్చి ధర్నా చేసే విధంగా చేశారని మండిపడ్డారు. అనంతరం పట్టణ పోలీసులు అక్కడికి చేరుకొని సర్దుబాటు చేసి తాళాలను అంగన్వాడి టీచర్లకు ఇవ్వడం జరిగింది.




## వ్యక్తిగత ప్రతిభను గుర్తించి ముందుకు సాగాలి - ప్రకాశరావు

అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రతీ ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి ముందుకుసాగాలని అప్పుడే జీవితంలో విజయం సాధ్యం అవుతుందని సాయి బాలాజీ స్కూల్ కరస్పాండెంట్ పి ప్రకాష్ రావు తెలిపారు మండలంలోని చెన్నారెడ్డి పల్లెకు చెందిన రాము అనే వ్యక్తి రెండు చేతులు లేకపోవడంతో కాళ్లు కూడా అంగవైకల్యంతో ఉండడం అతని లక్ష్యాలనుసాధించుకోవడం కోసం అతనిలోని ప్రతిభను విద్యార్థులకు చూపించి మైమరిపించాడు. తన నృత్యంతో పాటలతో మోటివేషనల్ స్పీచ్ తో చిన్నారులను అలరించాడు. అతనిలోని ప్రతిభకు ముగ్ధులైన సాయి బాలాజీ విద్యార్థులు,ఉపాధ్యాయులు రూ8600 అతనికి అందజేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి ప్రకాష్ రావు మాట్లాడుతూ రాము లాగా అందరూ వారిప్రతిభలను గుర్తించి ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముట్టడించిన అంగన్వాడీలు



అగ్ని న్యూస్,మార్కాపురం:తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అంగాన్వాడి కార్యకర్తలు, సహాయకులు తహశీల్దార్ కార్యాలయం ముట్టడించారు. పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేఖంగా కార్యకర్తలు, ఆయాలు నినాదాలు చేశారు.కనీసం హక్కులను సాధించుకునేలా పోరాటం చేయడానికికూడా లేకుండా దుర్మార్గంగా చర్యలు చేపట్టడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే ముందు ముందు తమ సత్తా చూపేందుకు ఏమాత్రం వెనుకాడబోమని హెచ్చరించారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు తోట రేణుక, వెంకట రత్నం తదితరులు మాట్లాడారు.

జనసేన జిల్లా కార్యక్రమాల నిర్వాహక


# కమిటీ సభ్యులుగా వీరిశెట్టి



అగ్ని న్యూస్, మార్కాపురం: జనసేన పార్టీ ప్రకాశం జిల్లా కార్యక్రమాల నిర్వాహక కమిటీ సభ్యులుగా వీరిశెట్టి శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని నాగబాబు తెలియజేశారు.

అమరజీవికి నివాళులు అర్పించిన

# జనసేన నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ అదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ అవతరణ కొరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి కోట్ల మంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జాయింట్ సెక్రటరీ నూనె సురేష్ బాబు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, గురునాథం, బీసా హరీష్ , పిల్లి శ్రీనివాసులు, తన్నీరు ప్రసాద్ పాల్గొన్నారు.

# సిఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు






అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల నూతన సిఐ గా భాధ్యతలు స్వీకరించిన ఆవుల వెంకటేశ్వర్లు ను టిడిపి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐతో మార్కాపురం ట్రాఫిక్ సమస్యను వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు. సిఐని కలిసిన వారిలో తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, రాష్ట్ర మైనారిటీ నాయకుడు పఠాన్ఇబ్రహీం, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ మౌలాలి, కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పసుపుల శేఖర్, షేక్ నూరుల్లాలు ఉన్నారు. అలాగే టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, అగ్ని న్యూస్ ఎడిటర్ కాళంరాజు రామకృష్ణ లు సీఐ ని కలిసి, పట్టణం లో నెలకొన్న సమస్యలు వివరించారు.



# రైలు ఢీకొని వృద్ధుడు మృతి

అగ్ని న్యూస్, తర్లుపాడు: రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన తర్లుపాడు రైల్వే గేట్ వద్ద చోటు చేసుకుంది. తర్లుపాడు – మార్కాపూర్ రోడ్డు లోని ఎల్ సి నం 231 గేటు మూసి ఉన్నసమయం లో దాటుతుండగా అకస్మాత్తుగా మార్కాపురం రైల్వే స్టేషన్ వైపు వెళ్తున్న సత్య సాయి ప్రశాంతి ఎక్స్ప్రెస్ రైలు ఢీకొని తర్లుపాడు మండలం నాయుడు పల్లె ఎస్సీ కాలనీకి చెందిన గోదా తిరుపాలు(65) అనేవృద్ధుడు మృతి చెందాడు. గేట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పాయింట్స్ మెన్, స్టేషన్ మాస్టర్ కు తెలియజేయగా, స్టేషన్ మాస్టర్ మార్కాపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.



# అమరజీవికి ఘన నివాళులు

అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కె వి జగన్ బాబు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి జగన్ బాబు మాట్లాడుతూ తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రమైన మన రాష్ట్రానికి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంగానామకరణం చేయాలని పట్టుదలతో 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రంగా ఆయన బలిదానంతో ఏర్పడిందే ఆంధ్ర రాష్ట్రమన్నారు. శ్రీరాములు ఆత్మబలిదానంతో కర్నూలు రాజధానిగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్ర ఏర్పడిందని అన్నారు. ఇలాంటి మహానుభావులు నడిచిన బాటలో ప్రతిఒక్కరం నడవాలనిసూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎస్.కె షకూర్,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

## స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్ దక్కించుకున్న
# జియంఆర్ విద్యాసంస్థ




అగ్ని న్యూస్, మార్కాపురం: బ్రెయిన్ ఫీడ్ అనే సంస్థ వారు అందిస్తున్న ప్రతిష్టాత్మక స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్ కు జి యం ఆర్ విద్యాసంస్థ ఎంపిక చేయబడినది. ఈ అవార్డును హైదరాబాద్ హైటెక్ సిటీ నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జి యం ఆర్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ , కరెస్పాండెంట్ జి.మల్లికార్జున రెడ్డి అందుకున్నారు. అవార్డు తీసుకున్న అనంతరం మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ జి యం ఆర్ విద్యాసంస్థలకు బెస్ట్ స్కూల్ అవార్డ్ రావడం గర్వకారణం అని, ఈ అవార్డ్ సాధించుటకు నిరంతర కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని కొనియాడారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూ కు 12 మంది
## ఏ కే వి కే కళాశాల విద్యార్థుల ఎంపిక



అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలు ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం (ఏ కే వి కే ) డిగ్రీ కళాశాల నందు ఫైనల్ ఇయర్ చదువుతున్న 12 మంది విద్యార్థులు పే టి యం ఆన్లైన్ సర్వీసెస్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో సెలెక్ట్ కావడం జరిగిందనీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఒకేసారి కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు సెలెక్ట్ కావడం హర్షనీయమని ఏ కే వి కే అధ్యక్ష, కార్యదర్శులు మండవ నాగేశ్వరరావు, పల్లాపు చెంచు రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పే టి యం కంపెనీ డిప్యూటీ మేనేజర్ శ్రీ రాజేష్, ఏ కే వి కే ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ పున్నయ్య, ప్లేస్ మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి, సీనియర్ అధ్యాపకులు ప్రభావతి, కోటేశ్వరావు పాల్గొన్నారు.

# రైల్వే కన్సర్వేటివ్ కమిటీలో కనిగిరి వాసులకు స్థానం



అగ్ని న్యూస్, కనిగిరి: కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి ఉద్దేశించి వేసిన కమిటీల్లో కనిగిరి నియోజకవర్గ వాసులకు స్థానం దక్కింది. కనిగిరి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అడిదం అనిల్, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గుండపనేని అభిలాష్ లకు స్థానం దక్కింది. ఈ సందర్భంగా టంగుటూరు రైల్వే కన్సర్వేటివ్ కమిటీ సభ్యులుగా మాకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరికి, రాష్ట్ర పదాధికారులకు, జోనల్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డికి, ప్రకాశం జిల్లా ఇంచార్జ్ రవి శంకర్ కి,జిల్లా బిజెపి అధ్యక్షులు పివి శివారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని రైల్వే స్టేషన్ అభివృద్ధి,ప్రజలకు మెరుగైన రైల్వే ప్రయాణికుల అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

# ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం



అగ్ని న్యూస్, పొదిలి:ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ఆర్యవైశ్యుల కు ఏ కష్టమొచ్చినా ముందుండి పోరాడుతానని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లో బిజెపి రాష్ట్ర నాయకులు టీ జే వెంకటేష్ సహకారంతో ఆర్యవైశ్య భవనాన్ని ఆధునికరిస్తామని, ఆర్యవైశ్యులు పార్టీలకు అతీతంగా సంఘ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామస్థాయి నుండి సభ్యత్వం నమోదు చేసి సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ను పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వరరావు, అదనపు కోశాధికారి వెచ్చసత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు చీమకుర్తి ప్రసాద్,రామ్మోహన్, వందనపు జగన్నాధ రావు, ఏ లక్ష్మణరావుచీతిరాల నాగేశ్వరరావు, దివ్వెల మురళి, అప్పల సత్యనారాయణ, పెరుమాళ్ళ చెంచు నారాయణ, నారాయణభూమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బోరు మోటార్ తీశారు మూయడం మరిచారు!



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు లో గల పొట్టి శ్రీరాములు పార్క్ లో గల బోరు మోటర్ ను తొలగించి కేసింగ్ పైప్ ని మూసి వేయకుండా వదిలేశారు. నిత్యం అక్కడకు ఆదుకోవడానికి పిల్లలు ఉయ్యాల ఉగటానికి వస్తుంటారు వారు ఆ బోరు బావిలో పడే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు బోరు రంధ్రాన్ని మూసి వేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.పి




అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 11వ వార్డు సచివాలయం పరిధి ( తోట బజార్)19వ వార్డు బృందావన అపార్ట్మెంట్ సమీపం పార్కులో ఏర్పాటుచేసిన ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమావేశానికి హాజరైన ప్రజలకు జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డు ని ఆవిష్కరించారు. తదుపరి వార్డులో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వార్డులో ముఖ్య నాయకుడు చెన్నకేశవ స్వామి పాలకమండలి సభ్యుడు పెరుమాళ్ళ కాశీ సురేష్ ఇంట్లోఏర్పాటుచేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్ ,జెసిఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర, కౌన్సిలర్సు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# తెదేపా లోకి చేరిన వైకాపా వర్గీయులు



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. గత కొద్ది రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ ఇంచార్జీ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారు. తాజాగా రాచర్ల మండలం యడవల్లి వైకాపా సర్పంచ్ భవనం పేరమ్మ, ఉప సర్పంచ్ రంగలక్ష్మమ్మ తో పాటు ఆరుగురు వార్డు మెంబర్లు తెదేపా తీర్థంపుచ్చుకున్నారు.వీరితోపాటు మరి కొందరికి పార్టీ కండువా కప్పి అశోక్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.



## అంగన్వాడిల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి నిరసనగా తహసిల్దార్ ఆఫీస్ ముట్టడి

అగ్ని న్యూస్, పొదిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా 1000 రూపాయలు ఇస్తామన్న  హామీని అమలు చేయకుండా  సమస్యలపై పోరాడే వారిపై, ఇదే మొండి వైఖరితో ఉంటే రాజకీయంగా మూల్యం చెల్లించాల్సి వస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ అన్నారు. శుక్రవారం అంగన్వాడీల  సమ్మె పట్ల ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పొదిలి ఐసిడిఎస్ ఆఫీస్ నుండి తహశీల్దార్ ఆఫీస్ వరకు ప్రదర్శన చేసి అనంతరం అంగన్వాడీలు ఆఫీసు ముట్టడించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కుటుంబం జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీసవేతనం కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి మొండివైఖరితో  సమస్య జఠిలమవుతుందన్నారు.తెలంగాణా కన్నా అదనంగా 1000రూపాయలు ఇస్తామన్న  హామీని అమలు చేయమంటే మాట తప్పను మడమ తిప్పను అనే ముఖ్యమంత్రి దౌర్జన్యంగా అంగన్వాడీ సెంటర్స్ తాళాలు పగులగొట్టి సెంటర్స్ నడపాలను కోవటం అవివేకం అన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించి గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు.అంగన్వాడీ సెంటర్స్ తాళాలు పగలగొట్టడానికి ఉరుకుతున్న అధికారులు అంగన్వాడీల కిచ్చే  11500 రూపాయలతో కుటుంబాలు ఎలా పోషించు కొంటారో ఆలోచించాలన్నారు.ప్రభుత్వ ఉడుత వూపు  బెదిరింపులకు అంగన్వాడీలు బెదరబోరని మహిళలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించిన దాఖలాలు లేవన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ న్యాయమైన సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు .అనంతరం పొదిలి మండల తహశీల్దారు అశోక్ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు.ఈ ముట్టడిలో సిఐటియు పొదిలి మండలం కార్యదర్శి బి.కోటేశ్వరావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)పొదిలి ప్రాజెక్టు అధ్యక్షురాలు యం.శోభారాణి, నాయకులు యస్.శారదలక్ష్మీదేవి,వెంకటమ్మ,షమీమ్ ,యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.










Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)